# విద్యా దృక్పథాలు

## విద్య అర్థం

1. 'విద్య' అనే పదాన్ని దేని నుంచి గ్రహించారు?

జ. ''విద్'' అనే సంస్కృతం

2. 'ఎడ్యుకేషన్' అనే పదాన్ని దేని నుంచి గ్రహించారు?

జ. లాటిన్ పదం

3. పాఠశాల అంటే?

జ. పాఠాలు చెప్పే ప్రాంతం

4. విద్యాలయం అంటే?

జ. విద్యను బోధించే ఆలయం

5. ఎడ్యుకేర్ అంటే?

జ. శిశువును అభివృద్ధి చేయడం

6. ఎడ్యుసియర్ అంటే?

జ. దారి చూపడం

## విద్య భారతీయ నిర్వచనాలు

7. 'మానవుణ్ని స్వావలంబకుడిగా, నిస్వార్థపరుడిగా చేసేది విద్య' అని తెలియజేసింది?

జ. రుగ్వేదం

8. 'విద్య తుది ఉత్పత్తి మోక్ష సాధన' అన్నదెవరు?

జ. ఉపనిషత్తులు

9. 'దేశం నుంచి పొందే శిక్షణ, దేశం పట్ల ప్రేమే విద్య' అన్నదెవరు?

జ. కౌటిల్యుడు

10. 'ఆత్మ సాక్షాత్కారమే విద్య' అన్నదెవరు?

జ. శంకరా చార్యుడు

11. 'మానవుణ్ని స్వశక్తిపై నిలపగలిగేదే విద్య' అన్నదెవరు?

జ. వివేకానందుడు

12. 'ఆత్మసిద్ధియే విద్య' అన్నదెవరు?

జ. అరవిందుడు

SAKSHI

13. 'మానవుడిలోని అత్యున్నత, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులను వెలికి తీసేదే విద్య ' అన్నదెవరు?

జ. మహాత్మాగాంధీ

14. 'విద్యార్థి సామర్థ్యాన్ని గురించి అతని శరీరంలో, ఆత్మలో సౌందర్యాన్ని, పరిపూర్ణతను అభివృద్ధి పరుస్తుందని' అన్నదెవరు?

జ. ప్లేటో

15. 'ఆరోగ్య వంతమైన మనిషిలో, ఆరోగ్య వంతమైన మనసు గలదే విద్య' అన్నదెవరు?

జ. అరిస్టాటిల్

16. 'ప్రతి మనిషిలోను నిక్షిప్తమై ఉన్న విశ్వజనీన భావనలను వెలికి తీసేదే విద్య'అన్నదెవరు?

జ. సోక్రటీస్

17. 'పిల్లవాడు అంతర్గతంగా, బాహ్యంగా వికసించడమే విద్య' అన్నదెవరు?

జ. ఫ్రోబెల్

18. 'మానవుని అంతర్గత శక్తుల సహజమైన, శ్రావ్యమైన, ప్రగతిశీల అభివృద్ధియే విద్య' అన్నదెవరు?

జ. పెస్టాలజీ

19. 'సంపూర్ణ జీవనమే విద్య' అన్నదెవరు?

జ. స్పెన్సర్

20. 'విద్య అంటే జీవించడానికి తయారు చేయడం కాదు, జీవితమే విద్య' అన్నదెవరు?

జ. జాన్ డ్యూయి

21. 'మనసును నియంత్రించడమే విద్య' అన్నదెవరు?

జ. ఎమర్సన్

22. విద్యలో ముఖ్యపాత్ర(సంకుచిత అర్థంలో) వహించేవారు?

జ. ఉపాధ్యాయుడు

23. ఓ వ్యక్తి పుట్టిన దగ్గర నుంచి జీవితాంతం స్వేచ్ఛగా పొందే అనేక అనుభవాల ద్వారా సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించిపెట్టేది?

జ. విస్తృత అర్థంలో విద్య

## విద్య ప్రక్రియలు

24. ఉపాధ్యాయుడు క్రియాత్మకంగా ఉండి, విద్యార్థి నిష్క్రియాత్మకంగా జరిగే విద్యా ప్రక్రియ?

జ. ఏక ధృవ ప్రక్రియ

25. ఉపాధ్యాయుడు, విద్యార్థి క్రియాత్మకంగా ఉండే విద్యా ప్రక్రియ?

జ. ద్వి ధృవ ప్రక్రియ

26. 'విద్యార్థి ప్రక్రియలు చేస్తూ విద్యనభ్యసించాలి' అనే విద్యా ప్రక్రియ?

జ. త్రి ధృవ ప్రకియ

27. నల్లబల్ల ప్రక్రియ ఏ విద్యా విధానంలో రూపొందించారు?

జ. 1986 జాతీయ విద్యా విధానం

28. ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ పథకంలో గదుల నిర్మాణానికి కేంద్రం భరించే ఖర్చు శాతం?

జ. 48 శాతం

29. APPEP (ప్రాథమిక విద్యా ప్రాజెక్ట్) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

జ. 1989

30. APPEP లో విద్యార్థుల్లో అభ్యసన వేగం పెంచడానికి ఉపయోగించే సూత్రాలు ?

జ. ఆరు సూత్రాలు

31. మన రాష్ట్రంలో DPEP ప్రారంభించిన సంవత్సరం?

జ. 1995-97

32. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం ఏ విద్యా ప్రాజెక్ట్‌లోని ముఖ్య లక్ష్యం?

జ. DPEP

33. 6 -11 సంవత్సరాల బాల బాలికలందరూ పాఠశాల్లో చేరేలా చూడటం ఏ విద్యా పథకం లక్ష్యం?

జ. DPEP (జిల్లా ప్రాథమిక విద్యా ప్రాజెక్ట్)

34. 'సర్వ శిక్షా అభియాన్' అనే నూతన విద్యా పథకాన్ని ప్రకటించిన ప్రధాని?

జ. అటల్ బిహారీ వాజ్‌పాయ్

35. 2007 నాటికి బడి ఈడు పిల్లలందరూ 5 సంవత్సరాల ప్రాథమిక విద్య పూర్తి చేయడం దేనిలో లక్ష్యం?

జ. సర్వ శిక్షా అభియాన్

36. సర్వ శిక్షా అభియాన్ నినాదం?

జ. అందరూ చదవాలి, అందరూ ఎదగాలి

37. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ప్రారంభించిన సంవత్సరం?

జ. 1989

38. దేశంలో మొత్తం ఎన్ని ఓపెన్ స్కూల్ రీజనల్ సెంటర్స్ ఏర్పాటు చేశారు?

జ. 10

39. ఓపెన్ స్కూల్ అందించే తరగతుల స్థాయి?

జ. 10 + 2

40. మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన సంవత్సరం?

జ. ఆగస్ట్ 15, 1995

SAKSHI

41. దేశ వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని సుప్రీంకోర్ట్ తీర్పు ఇచ్చిన సంవత్సరం?

జ. 2004

42. 2002 ఏప్రిల్, 1 నుంచి OBB దేనిలో సమైక్యమైంది?

జ. SSA (సర్వశిక్షా అభియాన్‌లో)

43. 'సార్వజనీన ఎలిమెంటరీ విద్య' లక్ష్యం?

జ. 15-35 సంవత్సరాల వయసు ఉన్న అణగారిన వర్గాల్లో 80 శాతం అక్షరాస్యత సాధన

44. DPEP మొదట ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?

జ. ఆంధ్రప్రదేశ్

45. కరస్పాండెన్స్ కోర్సులు ఏ విద్యా విధానానికి కేంద్రం?

జ. అనియత విద్య

46. విద్యార్థి తన అనుభవాల ద్వారా తన ప్రవర్తనను సరిదిద్దుకోవడం ఏ విద్యా విధానానికి కేంద్రం?

జ. యాదృచ్ఛిక విద్య

47. 'శీల నిర్మాణమే విద్య' అన్నదెవరు?

జ. దయానంద సరస్వతి

48. 'మొక్కలు వ్యవసాయం ద్వారా ఎదిగితే, విద్యార్థులు విద్యతో ఎదుగుతారు' అన్నదెవరు?

జ. జాన్‌లాక్

49. ప్రభుత్వ నియమం ప్రకారం ఓ ఉపాధ్యాయునికి ఉండాల్సిన కనీస విద్యార్థుల సంఖ్య?

జ. 40

50. ప్రపంచంలో మొట్ట మొదట సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రారంభించిన దేశం?

జ. ఇంగ్లండ్

51. 'అందరికీ విద్య' దేని ముఖ్య లక్ష్యం?

జ. జాతీయ విద్యా విధానం 1986

52. 'విద్య అన్ని సమస్యల పరిష్కారానికి దారి చూపే అతి విశాల మార్గం' అన్నదెవరు?

జ. స్వామి వివేకానంద

53. వెట్టిచాకిరి నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

జ. 23

54. ఏ అధికరణ స్త్రీ విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచిస్తుంది?

జ. ఆర్టికల్ 15(3)

55. OBB నిర్వహణ, పాఠశాల అదనపు గదుల నిర్వహణకయ్యే ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం భరించే ఖర్చు శాతం?

జ. 40 శాతం

56. విద్యలో స్తబ్ధత అంటే?

జ. విద్యార్థి ఒకే తరగతిలో 1 సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఉండటం

57. విద్యలో వృథా అంటే?

జ. ప్రాథమిక విద్య పూర్తి చేయకుండా మధ్యలో బడి మానివేయడం

58. ప్రస్తుతం ప్రాథమిక స్థాయిలో ఉన్న నిలుపుదల రేటును 5 శాతం కంటే దిగువకు తగ్గించడం ఏ విద్యా విధాన పథక లక్ష్యం?

జ. DPEP

59. 6-14 సంవత్సరాల బాలబాలికలందరికీ ప్రాథమిక విద్య అందజేయాలని సూచించే ప్రకరణ?

జ. 45వ ప్రకరణ

60. అభ్యసనలో విద్యార్థుల భాగస్వామ్యం పెరిగిన విద్యా విధాన పథకం?

జ. APPEP

61. రాష్ట్రంలో నాన్-డిటెన్షన్ పద్ధతి ప్రవేశపెట్టిన సంవత్సరం?

జ. 1971

62. భారతదేశ భవిష్యత్ తరగతి గదుల్లో రూపు దిద్దుకొంటుందని చెప్పిన కమిషన్?

జ. కొఠారి కమిషన్ (1964-66)

63. 'జాతికి రూపురేఖలు దిద్దేది పాఠశాలలే కాని పార్లమెంట్ కాదు' అన్నదెవరు?

జ. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

64. ఈశ్వర్ భాయ్ పటేల్ వీసీగా పని చేసిన యూనివర్సిటీ?

జ. గుజరాత్ విశ్వవిద్యాలయం

65. వృథా-స్తబ్ధతలను పేర్కొన్న కమిటీ?

జ. హార్టాగ్ కమిటీ

SAKSHI